epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 101 | 28-06-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00





# గోదావరి వరదలపై అప్రమత్తం కండి

**గతానుభవాలతో ముందస్తు నష్టనివారణ చర్యలు**

**పుష్కరాల సందర్భంగా గోదావరి తీరం పరిశుభ్రంగా ఉండాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు**

2

గోదావరి వరదల వల్ల ప్రజానష్టం, పంట నష్టం లేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతం భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో వరదల పట్ల జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయలో గోదావరి వరదల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికపై శనివారం జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గోదావరి వరదల సన్నద్ధతపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశంలోపలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలన్నారు.





## హైదరాబాద్‌లో డోనాల్డ్ ట్రంప్ అవెన్యూ

**భారత్‌కు కృతజ్ఞతలు అంటూ ట్రూత్‌తో ట్రంప్ వెల్లడి**

2

భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ పక్కనున్న రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' అని పేరు పెట్టిన నేపథ్యంలో ఆయన స్పందించారు. 'ఈ విధంగా గౌరవం పొందిన అమెరికా తొలి అధ్యక్షుడిని నేను. ధన్యవాదాలు భారత్' అంటూ ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్'లో పోస్టు చేశారు.



## శంషాబాద్‌ల ప్రాంతంలో చిరుత సంచారం

**స్థానికుల సమాచారంతో అధికారుల వేట**

2

హైదరాబాద్‌లోని శంషాబాద్ ప్రాంతంలో చిరుత సంచరిస్తోందనే ప్రచారం స్థానికంగా కలకలం రేపుతోంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిసరాల్లోని చిన్మయ స్కూల్ సమీపంలో చిరుత కనిపించిందంటూ స్థానికులు సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.



2

## రాష్ట్ర రోడ్లకు ఇక మహర్దశ

**హ్యామ్ రోడ్లకు నేడు సిఎం శంకుస్థాపన**

**నల్లగొండ జిల్లా కనగల్‌లో నేడు శ్రీకారం**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల రూపురేఖలను మార్చేలా ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) పద్ధతిలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక రోడ్ల పనులకు 28న నల్గొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.



2

## ఆర్టీసీ కార్మికుల హామీలను నెరవేరుస్తున్నాం

**వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం తగదు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ**

తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ... 32 డిమాండ్లలో 29 పరిష్కారానికి చర్యలు పూర్తి అయ్యాయన్నారు. 11శాతం పీఆర్సీ జులై జీతాల నుంచే అమలు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామన్నారు. విలీన కమిటీలో కార్మిక ప్రతినిధులకు చోటు కల్పిస్తామని చెప్పారు.



2

## ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నారు ?

**ఆ చీకటి ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పండి**

**తెలంగాణ హక్కులుకు భంగం**

**వాటిల్లేలా రేవంత్ నిర్ణయాలు**

**మరోమారు విమర్శలు గుప్పించిన హరీష్ రావు**

## సీషెల్స్ పర్యటనలో వృద్ధ తాబేలును చూడనున్న మోడీ

**న్యూఢిల్లీ,**

హిందూ మహాసముద్ర ద్వీపం సీషెల్స్‌లో వచ్చే వారం ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ పర్యటన వేళ ఆయన అక్కడ నేషనల్ బోటానికల్ గార్డెన్స్‌ను సందర్శించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన అక్కడ ఓ వృక్షాన్ని నాటనున్నారు. భారత్, సీషెల్స్ మధ్య 50 ఏళ్ల దౌత్య బంధానికి ప్రతీకగా ప్రధాని మోదీ ఈ పర్యటన చేపట్టనున్నారు. సీషెల్స్ జాతీయ దినోత్సవ సంబరాల్లో మోదీ గౌరవ అతిథిగా పాల్గొంటారు. ఇక ప్రపంచంలో ప్రాణాలతో ఉన్న అతి వృద్ధ జంతువును కూడా ప్రధాని మోదీ దర్శించుకోనున్నారు. 1832లో పుట్టిన తాబేలును ఆయన వీక్షించనున్నారు. ఆ తాబేలు పేరు జోనాథన్. ఇప్పుడు అది సుమారు 194 ఏళ్లు ఉంటుందని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అంచనా వేసింది. సుమారు రెండు శతాబ్దాలకు చేరుకున్న ఆ జంతువు ఎన్నో చరిత్రాత్మక సందర్భాలకు సాక్షిగా నిలిచింది. వయసు మీరినా ఆ తాబేలు మాత్రం ఆరోగ్యకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. వెటరర్నీ డాక్టర్లు దాని ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారు. అయితే వయసు రీత్యా ఆ తాబేలుకు కంటి చూపు మందగించింది. వాసన గుర్తుపట్టే గుణాన్ని కూడా కొంత కోల్పోయినట్లు తెలుస్తోంది.





## పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?



## నేడు పల్స్ పోలియో కార్యక్రమం

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం పల్స్ పోలియో నిర్వహించనున్నారు.

2

# గోదావరి వరదలపై అప్రమత్తం కండి

## గతానుభవాలతో ముందస్తు నష్టనివారణ చర్యలు

## పుష్కరాల సందర్భంగా గోదావరి తీరం పరిశుభ్రంగా ఉండాలి

## అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల ఆదేశాలు




భద్రాద్రి కొత్తగూడెం, అక్షరకలం ప్రతినిధి

గోదావరి వరదల వల్ల ప్రజానష్టం, పంట నష్టం లేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతం భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో వరదల పట్ల జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయలో గోదావరి వరదల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికపై శనివారం జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గోదావరి వరదల సన్నద్ధతపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశంలోపలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత వరదల అనుభవాలను పరిగణలోకి తీసుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశర చేశారు. వరదల వల్ల రహదారులు బ్లాక్ అయ్యే గ్రామాలను గుర్తించాలని సూచించారు. అత్యవసర వైద్యసేవలు, నిత్యావసర వస్తువుల రవాణాకు అడ్డంకులు లేకుండా యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమీక్షకు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏపీఓ రాహుల్, మేయర్ మూడ్ గణెళిశ్, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు.

# హైదరాబాద్‌లో డోనాల్డ్ ట్రంప్ అవెన్యూ

## భారత్‌కు కృతజ్ఞతలు అంటూ ట్రూత్‌తో ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి

భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ పక్కనున్న రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' అని పేరు పెట్టిన నేపథ్యంలో ఆయన స్పందించారు. 'ఈ విధంగా గౌరవం పొందిన అమెరికా తొలి అధ్యక్షుడిని నేను. ధన్యవాదాలు భారత్' అంటూ ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్'లో పోస్టు చేశారు. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న హైదరాబాద్‌లో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ పక్కన ఉన్న రోడ్డుకు 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేశారు. ఆ ప్రత్యేక ఫలకాన్ని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఆవిష్కరించారు.మెరికాకు చెందిన కీలక టెక్ కంపెనీలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్‌లు ఈ రోడ్డుకు దగ్గర్లోనే ఉన్నాయి. ఈ పేరు మార్పును తెలంగాణ ప్రభుత్వం భారత్–అమెరికా సంబంధాలకు గుర్తింపుగా, అలాగే హైదరాబాద్ అంతర్జాతీయ సాంకేతిక కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో తీసుకున్న ప్రతీకాత్మక నిర్ణయంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ ధన్యవాదాలు తెలియజేశారు.

# శంషాబాద్‌ల ప్రాంతంలో చిరుత సంచారం

## స్థానికుల సమాచారంతో అధికారుల వేట

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్‌లోని శంషాబాద్ ప్రాంతంలో చిరుత సంచరిస్తోందనే ప్రచారం స్థానికంగా కలకలం రేపుతోంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిసరాల్లోని చిన్మయ స్కూల్ సమీపంలో చిరుత కనిపించిందంటూ స్థానికులు సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. చిరుత ఆనవాళ్లు, పాదముద్రలు లేదా ఇతర ఆధారాలు ఉన్నాయా అనే దానిపై అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. అవసరమైతే ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తామని అధికారులు తెలిపారు. చిరుత కనిపించిందనే వార్తతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా స్కూల్ పరిసర ప్రాంతాలు, నివాస కాలనీల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అయితే ఇప్పటివరకు చిరుత సంచారంపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ కాలేదు. అటవీశాఖ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి, చిరుత ఆనవాళ్లు లభించిన తర్వాతే స్పష్టమైన సమాచారం అందజేస్తామని తెలిపారు. ప్రజలు వదంతులను నమ్మకుండా, ఏదైనా అనుమానాస్పద జంతువు కనిపిస్తే వెంటనే అటవీశాఖ లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# ఆర్టీసీ కార్మికుల హామీలను నెరవేరుస్తున్నాం

## వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం తగదు

## మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం మీడియాతో మాట్లాడుతూ... 32 డిమాండ్లలో 29 పరిష్కారానికి చర్యలు పూర్తి అయ్యాయన్నారు. 11శాతం పీఆర్సీ జులై జీతాల నుంచే అమలు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామన్నారు. విలీన కమిటీలో కార్మిక ప్రతినిధులకు చోటు కల్పిస్తామని చెప్పారు. గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతే విలీన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విలీన ప్రక్రియపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందన్నారు. కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఎన్నికల నోడల్ అధికారిగా జేఎల్‌సీ సునీత నియామకం జరిగిందన్నారు. ఏపీ తరహా ఇబ్బందులు రాకుండా విలీన విధివిధానాలను రూపొందించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు. సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం.పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి విధివిధానాలు రూపొందించే అధికారుల కమిటీలో కార్మిక ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో కార్మికులు ఏకగ్రీవంగా నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. అయితే ఆ కమిటీలో ఉండే కార్మిక నాయకులు గుర్తింపు పొందిన సంఘం నుంచి ఉండాలంటే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయం అందరి సమక్షంలో తీసుకున్నామని వెల్లడించారు. దీనిలో భాగంగానే ప్రభుత్వం ఇప్పటికే గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించిందని, లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను ఎన్నికల నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి త్వరలోనే గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించే దిశగా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించి, ఆ సంఘం నుంచి ప్రతినిధులను విలీన కమిటీలో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ మాదిరి విలీనం తర్వాత ఇబ్బందులు కలగవద్దని గుర్తింపు కార్మిక సంఘాల నేతలను కమిటీ లో చేర్చి విధివిధానాలు రూపొందించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ పరిస్థితుల్లో కొంతమంది కార్మిక సంఘాల నాయకులు గుర్తింపు సంఘాల ఎన్నికలు జరగకుండా, విలీన ప్రక్రియను కూడా వివాదాస్పదం చేసేలా వ్యవహరించడం సరికాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందని, కార్మికులు వాస్తవాలను గుర్తించి అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మాట మీద నిలబడే కాంగ్రెస్ ప్రభుత్వం విలీన ప్రక్రియ గురించి భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని గుర్తింపు సంఘం కార్మిక నేతలను కమిటీ లో చేర్చి విలీన విధివిధానాలు రూపొందించాలని భావిస్తుంది దీనిని సమస్త కార్మిక లోకం గమనించగలరని అన్నారు.

# రాష్ట్ర రోడ్లకు ఇక మహర్దశ

## హ్యామ్ రోడ్లకు నేడు సిఎం శంకుస్థాపన

## నల్లగొండ జిల్లా కనగల్‌లో నేడు శ్రీకారం

నల్లగొండ, అక్షరకలం ప్రతినిధి


తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల రూపురేఖలను మార్చేలా ప్రభుత్వం భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) పద్ధతిలో చేపట్టనున్న ఈ ప్రతిష్టాత్మక రోడ్ల పనులకు 28న నల్గొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ మెగా రోడ్డు ప్రాజెక్టు కోసం ప్రభుత్వం సుమారు రూ. 13,006 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాలను అనుసంధానిస్తూ వేగవంతమైన, సురక్షితమైన , అత్యాధునిక రవాణా సౌకర్యాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6,092 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 441 రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, వాణిజ్య పరంగా కీలకమైన మార్గాలను బలోపేతం చేసేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. హ్యామ్ విధానం లో చేపట్టడం వల్ల పనులు అత్యంత నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రయాణ సమయాన్ని తగ్గించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ రహదారుల రూపకల్పన జరిగింది. కనగల్‌లో జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులు, ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కానున్నారు. ఈ పనులు పూర్తయితే తెలంగాణలో మౌలిక వసతుల రంగం సరికొత్త మైలురాయిని అధిగమిస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

# నేడు పల్స్ పోలియో కార్యక్రమం

## చిన్నారులకు పోలియో చుక్కలకు ఏర్పాట్లు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ఆదివారం పల్స్ పోలియో నిర్వహించనున్నారు.అయిదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని నవజాత శిశువులు మొదలుకుని 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. జూన్ 28న రాష్ట్రవ్యాప్తంగా పోలియో బూత్‌లలో డ్రాప్స్ వేస్తారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి మిగతా చిన్నారులకూ పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో పట్టణ ప్రాంతాలు అధికంగా ఉండటంతో జులై 1న అదనంగా మరో రోజు కార్యక్రమం కొనసాగుతుంది. ఇకపోతే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇప్పటికే ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఒక్కరు కూడా మిగిలిపోకుండా బూత్‌లు, మొబైల్ బృందాలు, ఇంటింటి సర్వేల ద్వారా పోలియో డ్రాప్స్ అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లోని బస్తీలు, కొత్త కాలనీలు, , గిరిజన ప్రాంతాల్లోని చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యాశాఖ, ఆర్టీసీ తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణలో చివరి పోలియో కేసు 2007లో నమోదైందని, పోలియో రహిత హోదాను ఉమ్మడి రాష్ట్రంలోనే సాధించామని ఈ సందర్భంగా అధికారులు గుర్తు చేశారు.



# పౌరసత్వానికి, పాస్‌పోర్టుకు తేడా తెలియదా?

## బాధ్యతాయుత పదవిలో ఉన్న ఎంపి ఇలాగేనా వ్యాఖ్యలు

## అసదుద్దీన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ భారత పాస్‌పోర్టులు, పౌరసత్వంపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒక ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా ఉన్న అసదుద్దీన్‌కు పాస్‌పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన తేడాలు తెలిసి ఉండాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని పేర్కొన్న కిషన్ రెడ్డి.. ప్రజలను తప్పుదారి పట్టించే ముందు అసదుద్దీన్ ఒవైసీ పౌరసత్వ చట్టం1955, పాస్‌పోర్ట్ చట్టం1967లను మరోసారి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. అసదుద్దీన్ వ్యాఖ్యలు చట్టంపై ఆయనకున్న అవగాహన లోపాన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నాన్ని సూచిస్తున్నాయని మండిపడ్డారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణను కొందరు తప్పుగా చిత్రీకరిస్తున్నారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. విదేశాంగ శాఖ వివరణ ప్రకారం భారత పాస్‌పోర్టు విలువలేనిదని అర్థం కాదని, పాస్‌పోర్టు ఒక్కటే భారత పౌరసత్వానికి తుది, ఖచ్చితమైన ఆధారం కాదని మాత్రమే ప్రభుత్వం పేర్కొందని ఆయన వివరించారు. భారత పౌరసత్వం అనేది ఎల్లప్పుడూ భారత రాజ్యాంగం , పౌరసత్వ చట్టం1955 ప్రకారమే నిర్ణయించబడుతుందని స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ చట్టం1967 ప్రకారం పాస్‌పోర్టు అనేది ప్రధానంగా విదేశీ ప్రయాణాల కోసం ఉపయోగించే ఒక పత్రం (÷సజీలు ఆనీఇ-బీపునిబి) మాత్రమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఆ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం.. ప్రజాహితం దృష్ట్యా భారత పౌరుడు కాని వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్టు లేదా ట్రావెల్ డాక్యుమెంట్‌ను జారీ చేసే ప్రత్యేక అధికారాన్ని కలిగి ఉంటుందని గుర్తుచేశారు. గతంలో కూడా ఇటువంటి ప్రత్యేక సందర్భాలు ఉన్నాయని, అందువల్ల పాస్‌పోర్టును మాత్రమే పౌరసత్వానికి తుది ప్రాతిపదికగా పరిగణించలేమని చెప్పారు. ఇది ఇప్పటికప్పుడు తెచ్చిన కొత్త నిబంధన కాదని, 1967లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. దాదాపు 60 ఏళ్లుగా అమల్లో ఉన్న చట్టపరమైన అంశాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వంపై నెట్టడం అవగాహన లోపమో, లేదా వాస్తవాలను దాచిపెట్టే కుట్రో అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరసత్వ చట్టం1955 ప్రకారం ఒక వ్యక్తికి భారత పౌరసత్వం అనేది జననం, వంశపారంపర్యం, నమోదు లేదా నేచురలైజేషన్ ప్రక్రియల ద్వారా మాత్రమే లభిస్తుందని కిషన్ రెడ్డి వివరించారు. గతంలో 2013లో బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. పాస్‌పోర్టు, జనన ధృవీకరణ పత్రం వంటి పత్రాలు మాత్రమే పౌరసత్వాన్ని నిరూపించడానికి పూర్తిగా సరిపోవని న్యాయస్థానం స్పష్టం చేసిందని, దేశంలోని ఇతర హైకోర్టులు కూడా ఇదే సూత్రాన్ని అనుసరించాయని గుర్తుచేశారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎలాంటి కొత్త విధానాన్ని లేదా నిబంధనను ప్రకటించలేదని, దేశ చట్టాలు, న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టం చేసిన పాత అంశాన్నే మరోసారి పునరుద్ఘాటించిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# ముగ్గురు సిఎంలు ఏం మాట్లాడుకున్నారు ?

## ఆ చీకటి ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పండి

## తెలంగాణ హక్కలుకు భంగం వాటిల్లేలా రేవంత్ నిర్ణయాలు

## మరోమారు విమర్శలు గుప్పించిన హరీష్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఇటీవల కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చీకటి ఒప్పందాలు ఏంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో మూడు రాష్ట్రాల సీఎంలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురే కూర్చుని ఏం ఒప్పందాలు చేసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఏపీలో గుండ్రేవుల ప్రాజెక్టులు కడతామంటుంటే మన ముఖ్యమంత్రి చారిత్రక ఒప్పందం అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులకు నీళ్లు ఇవ్వబోమని ట్రిబ్యునల్ చెప్తే, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాన్ని రానీయకుండా అడ్డుకున్నామని, కానీ ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి తన శిష్యుడైన తెలంగాణలో సీఎం అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును ముందుకు తెచ్చారని ఆరోపించారు. ఆర్‌డీఎస్ కు పక్కా నీటి కేటాయింపులపై ఏమైనా స్పష్టమైన హామీ వచ్చిందా అని ప్రశ్నిస్తూ, రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన లేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కాంప్రమైజ్ అయినా బీఆర్ఎస్ అస్సలు ఒప్పుకోదని స్పష్టం చేశారు. గత అరవై ఏళ్లలో కాంగ్రెస్ ఏడాదికి సగటున 4 టీఎంసీల చొప్పున అనుమతులు తెస్తే, బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున పర్మిషన్లు తెచ్చామని గుర్తుచేశారు. మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నామని, ఇంకా 138 టీఎంసీల అనుమతులు రావాల్సి ఉందని వివరించారు. ఏపీ ప్రభుత్వం అక్రమంగా 'బనకచర్ల' ప్రాజెక్ట్ నిర్మిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయిందని, ఆ నిద్రను తట్టిలేపింది బీఆర్ఎస్సేనని చెప్పారు. పాలమూరు పేరిట సమ్మక్క సారక్క ప్రాజెక్టును రేవంత్ రెడ్డి ఎండబెడుతున్నారని, తాగేందుకు మంచి నీళ్లు లేక పాలమూరు తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని మేడిగడ్డ గేట్లను రిపేర్ చెయ్యడం చేతకాదు గానీ, తుంగభద్ర గేట్ల రిపేర్ కోసం రేవంత్ రెడ్డి వెళ్తున్నారని విమర్శించారు. హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డికి హిట్లర్ స్ఫూర్తి అయితే, నీళ్ల విషయంలో రోమ్ తగలబడుతుంటే ఫిడేల్ వాయించిన నీరో చక్రవర్తి స్ఫూర్తి అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రి అయిన రేవంత్ రెడ్డి, తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావొద్దని హరీష్ రావు హితవు పలికారు. కాంగ్రెస్ వైఖరి వల్ల ఆంధ్రప్రదేశ్ సుజలం, కర్ణాటక సుఫలం, తెలంగాణ నిష్ఫలంగా మారుతోందని, కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు ఒక్క చుక్క నీటి విషయంలో అన్యాయం జరిగినా కేసీఆర్, బీఆర్ఎస్ ఊరుకునే ప్రసక్తే లేదని తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.

# పోలియో చుక్కల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి -- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.జిల్లాలో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా పోలియో బూత్‌లు, మొబైల్ బృందాలు, ఇంటింటి సర్వే బృందాల ద్వారా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు.జూన్ 28న జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,137 పోలియో బూత్‌లలో ఉదయం 7.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అనంతరం జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి తొలి రోజు మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు.జిల్లాలోని 1,80,405 మంది 0--5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1,583 మంది ఏఎన్‌ఎంలు, 904 మంది ఆశా కార్యకర్తలు, 1,505 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 625 మంది ఇతర వాలంటీర్లు, 6 మంది ప్రోగ్రామ్ అధికారులు పాల్గొంటున్నట్లు వివరించారు.వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, పట్టణ బస్తీలు, కొత్త కాలనీలు, గిరిజన ప్రాంతాల్లో నివసించే చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి కూడా తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, మరోసారి వేయించడం ద్వారా చిన్నారులకు పూర్తి రక్షణ లభిస్తుందని తెలిపారు.తల్లిదండ్రులందరూ తమ పిల్లలను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.



# ఆలయ పునరుద్ధరణ పనుల కు శ్రీకారం

అక్షర కలం / భద్రాచలం

భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామివారిఆలయంలోభక్తులకుఎలాంటిఅసౌకర్యంకలగకుండా శాస్త్రోక్తంగాపనులుచేపట్టాలిభద్రాచలంశాసనసభ్యులుతెల్లం.వెంకట్రావు,జిల్లాకలెక్టర్అంకిత్,భారతదేశంలోదక్షిణఅయోధ్యగాపేరుగాంచినభద్రాచలంశ్రీసీతారామచంద్రస్వామివారిదేవస్థానంపునరుద్ధరణపనులుఆగమశాస్త్రప్రకారంవేదపండితులమంత్రోచ్చాంణలనడుమ శనివారం రోజున ఉదయం ఏడు గంటల ముప్పై నిమిషాలకు ఘనంగాప్రారంభించడం జరిగిందని భద్రాచలంశాసనసభ్యులుతెల్లం.వెంకట్రావు,అన్నారు.శనివారం నాడుభద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆలయ పునరుద్ధరణ పనులు జిల్లా కలెక్టర్ అంకిత్,సబ్.కలెక్టర్.మృనాల్.శ్రేష్ట,మరియువేదపండితులమంత్రోచ్ఛారణలతోశాస్త్రోక్తంగాఉదయంఏడుగంటలకుముప్పైనిమిషాలకుప్రారంభించారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూదేశంలోనేప్రసిద్ధిగాంచినభద్రాచలంలోనిసీతారామచంద్రస్వామి దేవస్థానంమాడవీధులుభక్తులకుసౌకర్యంగాఉండేలానిర్మాణాలు చేపట్టిదేవస్థానమునుటెంపుల్.సిటీగారూపొందించడానికితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు వందల నలభై కోట్ల రూపాయలను మంజూరు చేసి శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం జరిగిన రోజునే గౌరవ ముఖ్యమంత్రి చేతులుమీదుగాశంకుస్థాపనచేయించడం జరిగిందని,మొదటి విడతగా మూడువందలయాభైకోట్లువిడుదల కాగా ప్రస్తుతం రెండు వందలకోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు.పవిత్ర పుణ్యక్షేత్రమైన ఈ



దేవస్థానానికిభక్తులుఅధికంగావస్తున్నందునవారుఎటువంటిఆటంకాలులేకుండాదర్శనంచేసుకునేలాసౌకర్యాలుకల్పిస్తూపునరుద్ధరణపనులుజరిపించడంజరుగుతుందని.రెండు వేల ఇరవై ఏడు జూన్ మాసంలో ప్రారంభమయ్యే గోదావరి పుష్కరాలనాటికిపూర్తిస్థాయిలోదేవస్థానంపునరుద్ధరణపనులుపూర్తయ్యేలాచర్యలుతీసుకుంటున్నామని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్,మాట్లాడుతూ,దేశవ్యాప్తంగాకోట్లాదిమందిభక్తులఆరాధ్య దైవంగావెలుగొందుతున్నభద్రాచలంశ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు.ఆలయ పునరుద్ధరణ పనులను ఆగమ శాస్త్రనిబంధనలకు అనుగుణంగా,సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తపద్ధతిలోనిర్వహించాలనిసంబంధిత అధికారులకుసూచించారు.

పునరుద్ధరణ పనుల సందర్భంగా ఆలయపవిత్రతకు,ఆధ్యాత్మికసంప్రదాయాలకుఎలాంటిభంగంకలగకుండప్రత్యేకశ్రద్ధవహించాలని,ప్రతినిర్మాణ ప్రక్రియనువేదపండితులు,ఆగమ శాస్త్రనిపుణులసూచనలమేరకుచేపట్టాలని పేర్కొన్నారు.అదేవిధంగా. పనుల కారణంగా ఆలయానికి వచ్చేభక్తులకుఎలాంటిఅసౌకర్యంకలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్నిఏర్పాట్లుచేయాలనిఅధికారులనుఆదేశించారు.స్వామివారిదర్శనం,నిత్యపూజలు,అర్చనలు,ఇతరసేవలునిరంతరాయంగాకొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.భక్తులరాకపోకలక్యూ లైన్లు,తాగునీరు,పరిశుభ్రత,భద్రతతదితర అంశాల్లోఎలాంటిఇబ్బందులు తలెత్తకుండాఅన్నిశాఖలుసమన్వయంతోపనిచేయాలనిఆదేశించారు. పునరుద్ధరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగాపా టిస్తూ, నిర్ణీతగడువులోపనులనుపూర్తిచేయాలని జిల్లా కలెక్టర్,సూచించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర రావు,ఇరిగేషన్ ఈ ఈ జానీ భద్రాచలం డిప్యూటీ తాసిల్దార్ ధనియాల.వెంకటేశ్వర్లు,సర్పంచ్ ఎ ఈఓ.శ్రీనివాస్,మరియువేదపండితులు,దేవస్థానంఅధికారులు,ఇంజినీరింగ్ శాఖఅధికారులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

డాకూర్ గ్రామంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహణసంగారెడ్డి జిల్లా అందోల్ మండలం డాకూర్ గ్రామంలో ఈరోజు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ఘనంగా నిర్వహించబడింది.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆయిల్ పామ్ విస్తరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు ఈ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ చేపట్టబడింది. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించి, అధిక విస్తీర్ణంలో మొక్కల నాటకాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ సందర్భంగా డాకూర్ గ్రామానికి చెందిన రైతు శ్రీ డాకూరి వెంకటేష్ గారి పొలంలో 5 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది. 2026-27 సంవత్సరానికి సంగారెడ్డి జిల్లాలో 3,000 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించగా, ఆ లక్ష్య సాధన దిశగా జిల్లాలోని వివిధ మండలాల్లో రైతులు ఆయిల్ పామ్ మొక్కల నాటకం చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు మరియు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ కృష్ణారెడ్డి గారు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఆయిల్ పామ్ పంటను కొనుగోలు చేసే సౌకర్యం ఉన్నందున రైతులు ఈ పంట సాగు వైపు మరింతగా ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పామ్ రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్రీ పి. సోమేశ్వరరావు గారు, ఉద్యాన అధికారి శ్రీమతి టి. సమత గారు, ఎజూా సంగయ్య స్వామీ, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ఏరియా మేనేజర్ శ్రీ ఈశ్వర్ రెడ్డి గారు మరియు ఇతర కంపెనీ ప్రతినిధులు శివరామ్, హర్ష మరియు అదేవిధంగా అందోల్ మండలానికి చెందిన రైతులు కిరణ్, వెంకటేశ్వర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# జూలై 1 నుంచి చెత్తను వేరు చేసి ఇవ్వాలి......

## - చెత్తను నాలుగు విభాగాలుగా విడదీసి తీసుకోవాలి.....

## - సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్-2026 అమలుకు కార్యాచరణ.....

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్ /కొల్చారం జూన్ 27(అక్షర కలం):-

జూలై ఒకటవ తేదీ నుంచి జిల్లాలో చెత్త వేరు చేసి తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘన వ్యర్థాల నిర్వహణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జులై ఒకటవ తేదీ నుంచి చెత్తను వేరు చేయకుండా ఇవ్వరాదన్నారు. ఇండ్లలోని వ్యర్థాలను తడి చెత్తను గ్రీన్ డబ్బాలో, పొడి చెత్తను బ్లూ డబ్బాలో, సానిటరీ చెత్తను రెడ్ డబ్బాలో, హానికరమైన చెత్తను బ్లాక్ డబ్బాలలో విడదీసి, వేరువేరుగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హోటల్స్, హాస్టల్స్, పరిశ్రమలు, రెస్టారెంట్లు, ధాబాలు, హాస్పిటల్స్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు సొంతంగా వ్యర్థాల నిర్వహణ చేసుకోవాలన్నారు. వాటన్నింటికీ ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చెత్త సేకరణ కోసం నాలుగు వేరు వేరు డబ్బాలు ఏర్పాటు చేయాలన్నారు.సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్-2026 అమలుకు కార్యాచరణ శాఖల సమన్వయం తప్పనిసరి జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్నియమాలు-2026ను సమర్థవంతంగా అమలు చేసి పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, ఎంపీడీవోలు, ఏపీవోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ పి ఎస్ క్విట్ ఇండియా

## సి పి ఎస్ రద్దు కోసం దేశ వ్యాప్త ఉద్యమం

## ఏ ఐ ఎన్ పి ఎస్ ఈ ఎఫ్ తెలంగాణ అధ్యక్షులు మాచన రఘునందన్

అక్షరకలం హైదరాబాద్




పాత పింఛను పథకం అమలు. న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలన్న డిమాండ్ తో.. జాతీయ స్థాయిలో ఉద్యోగులు సంఘటితం అవుతున్నారని ఆల్ ఇండియా న్యూ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాచన రఘునందన్ తెలిపారు.శనివారం నాడు ఆయన హైదరాబాద్ లో మాట్లాడుతూ..కొత్త పింఛను పథకం రద్దు కోసం పోరాటం చేస్తున్న పలు సంఘాలు జులై మొదటి వారం లో డిల్లీ లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రఘునందన్ వివరించారు.వన్ రేషన్ వన్ నేషన్,వన్ ఎలక్షన్ వన్ నేషన్ అని గొప్పగా చెప్పుకునే మనం వన్ నేషన్ వన్ పెన్షన్ అనే నినాదం తో.. ఉద్యోగులు గళం వినిపించనున్నట్లు రఘునందన్ వివరించారు.పదవి విరమణ తర్వాత పింఛను రాని కొలువు కన్నా..ఆకర్షణీయమైన వేతనం వచ్చే ప్రైవేటు ఉద్యోగమే మిన్న అనే భావన ఉద్యోగుల్లో, నిరుద్యోగుల్లో నెలకొందని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు.రాజకీయ పార్టీలు,పాలకులు ఎప్పటికప్పుడు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ.. ఓ పి ఎస్ ఇస్తాం. సి పి ఎస్ రద్దు చేస్తాం అని అంటున్నాయే తప్ప ఎన్నికల తర్వాత తాము ఇచ్చిన హామీల సంగతే మర్చి"పోతున్నారని" రఘునందన్ విస్మయం వ్యక్తం చేశారు. హిమాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో పాత పింఛను పథకం అమలు చేస్తున్నారని రఘునందన్ వివరించారు."మేం న్యూ పెన్షన్ స్కీమ్ నుంచి బయటకు వచ్చేస్తాం" అని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సి పి ఎస్ స్కీమ్ నుంచి ఎగ్జిట్ కావచ్చని "మాచన" అన్నారు. ఉద్యోగుల డబ్బు తో.. ప్రభుత్వాలు జూదం ఆడుతున్నాయి అని జన సామాన్యం భావించేలా ప్రభుత్వాలు ఎంత సేపు పాత పింఛను పథకం కంటే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉత్తమం అని మాయ మాటలు చెప్పి ఉద్యోగులను అయోమయానికి గురి చేస్తున్నారని రఘునందన్ అభిప్రాయపడ్డారు.అందుకే పాలకులకు తమ గోడు వినిపించడానికి జాతీయ స్థాయిలో ఉద్యోగ సంఘాల అన్ని ఏకమై "ఎన్ పి ఎస్ క్విట్ ఇండియా" అని నినదించనున్నట్లు రఘునందన్ స్పష్టం చేశారు.ఆనాడు గాంధీ జీ క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహించిన తీరులోనే ఈ ఆందోళన కొనసాగే అవకాశం లేకపోలేదని "మాచన" అన్నారు.

# విద్యుత్ అధికారులు.... - ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా.... - రైతుల ఆవేదన.....

మెదక్ /కొల్చారం జూన్ 27(అక్షర కలం):-

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ గ్రామ పరిధిలోని పొలంలో ఉన్న విద్యుత్ వైర్లు పొలంలో నడుచుకుంటూ వెళ్తే తలకు తాకినట్లుగా కనిపిస్తున్న దృశ్యం. అంటే విద్యుత్ అధికారులు ఇంత నిర్లక్ష్యమా రైతులకు ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా? అని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు మండలంలోని కొన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొన్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. చిన్న ఘనపూర్ గ్రామంలోని గోల్ బై దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మ్ సమీపంలో గల పొలంలో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్న విద్యుత్ లైన్మెన్ కు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని పొలం బకాయి చేస్తున్న రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కొల్చారం మండలం విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ వైర్లను మరమ్మతులు చేయించి, రైతులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని




రైతులు కోరారు . ఇప్పటికైనా విద్యుత్ మరమ్మత్తు ఎప్పుడు చేస్తారో అని రైతు విద్యుత్ అధికారులు వేడుకుంటున్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని రైతులకు తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 27:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 37, 51, 40 డివిజన్ లలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను మండల తహశీల్దార్ రఫతుల్లా, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బిఎల్ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బిఎల్ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# రాజ్యాధికార సమరభేరి గోడ పత్రుల ఆవిష్కరణ

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 27:


రాజ్యాధికార సమరభేరి గోడ పత్రులను జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో శనివారం రాజ్యాధికార పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి కొమ్ముల ప్రవీణ్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జులై 5వ తేదీన భువనగిరిలో నిర్వహించే భారీ బహిరంగ సభకు జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొని సభను




విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కోరే రంజిత్ కుమార్, కో కన్వీనర్ అరకటి రవీందర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ టెంకి శ్రీనివాస్, జిల్లా నాయకులు మహేష్ వర్మ, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మహమ్మద్ లతీఫ్, మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కాలి సుధాకర్, పడాల శివతేజ, దాస్యపు దీపక్, పాకాల దినకర్, బూర రవీందర్, వాసాల అనిల్, రాజ్ కుమార్, దెబ్బటీ శంకర్, తగరం రాజకుమార్, భీమిని రమేష్, ఆడిచర్ల రూప దేవి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక


# ఆట



# వైభవ్ సూర్యవంశీకి ప్రత్యేక డ్రెస్సింగ్ రూమ్


భారత సీనియర్ క్రికెట్ జట్టులోకి దూసుకొచ్చిన 15 ఏళ్ల ఓపెనింగ్ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ అరంగేట్రానికి ముందే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. త్వరలో జరగబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌ల కోసం భారత జట్టులో చోటు దక్కించుకున్న ఈ టీనేజ్ స్టార్, బ్రిటన్ పర్యటనలో ఒక వింతైన పరిస్థితిని ఎదుర్కోబోతున్నాడు. అతను మైనర్ (చిన్నపిల్లవాడు) కావడంతో అక్కడి 'మైనర్ల రక్షణ నిబంధనల' ( ప్రకారం అతనికి పర్యటన పొడవునా ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. యునైటెడ్ కింగ్‌డమ్ క్రికెట్ నిబంధనల ప్రకారం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని 'అండర్-16' ఆటగాడిగా (మైనర్‌గా) పరిగణిస్తారు, పెద్దవాడిగా కాదు. బ్రిటన్ చట్టాల ప్రకారం మైనర్లయిన ఆటగాళ్లు వయసులో పెద్దవారైన మిగతా జట్టు సభ్యులతో కలిసి డ్రెస్సింగ్ రూమ్‌లను గానీ, షవర్ (స్నానపు) గదులను గానీ పంచుకోవడానికి వీల్లేదు.






# వన్డే ప్రపంచకప్ 2027లో రో-కో ఆడాలి


వన్డే ప్రపంచకప్ 2027లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడటంపై వస్తున్న పుకార్లకు రవిచంద్రన్ అశ్విన్ గట్టి కౌంటర్ ఇచ్చాడు. వీరిద్దరిపై పనిగట్టుకుని కొందరు నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డాడు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం వచ్చే ప్రపంచకప్‌లో రో-కో కచ్చితంగా ఆడాలని స్పష్టం చేశాడు. అలాగే బీసీసీఐ సెలక్టర్లు కూడా వీరి భవితవ్యంపై ఇప్పుడే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటే.. ఎలాంటి గందరగోళం లేకుండా వారు పూర్తి నమ్మకంతో టోర్నీకి సిద్ధమవుతారని అశ్విన్ సూచించాడు. టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ .. భవితవ్యంపై భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా రోహిత్, కోహ్లీ అడుగులు వేస్తున్నారు. కానీ వారు ఈ మెగా టోర్నీలో ఆడతారా.. లేదా అనే అంశంపై బీసీసీఐ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వడం లేదు.




# అక్షితా రాజ్‌తో ఆకాశ్ దీప్ వివాహం

భారత పేస్ బౌలర్ ఆకాశ్ దీప్ ఇటీవల పెళ్లి చేసుకున్నాడు. తన పెళ్లికి సంబంధించిన వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. అయితే పెళ్లికి హాజరైన ఓ అతిథి రోహిత్, కోహ్లి, ధోనీని ఎందుకు పిలవలేదు అంటూ అడగ్గా.. ఆకాశ్ దీప్ చమత్కారంగా సమాధానమిచ్చాడు. వారణాసికి వాళ్లు వచ్చి ఉంటే పెళ్లి ఎవరైనా జరగనిచ్చేవారా? అంటూ ఫన్నీగా చెప్పాడు. ప్రస్తుతం గాయాల భారిన పడ్డ ఆకాశ్ దీప్ జట్టులో చోటు కోల్పోయాడు. టీమిండియా పేస్ బౌలర్ ఆకాశ్ దీప్ ఇటీవల వారణాసిలో అంగరంగ వైభవంగా అక్షితా రాజ్‌ను వివాహం చేసుకున్నాడు. తన పెళ్లి వేడులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అభిమానులు, టీమిండియా ఫ్యాన్స్ అందరూ ఆకాశ్‌కు కామెంట్స్ రూపంలో శుభాకాంక్షలు తెలిపారు. అయితే, ఈ వివాహానికి హాజరైన ఓ అతిథి ఆకాశ్ దీప్‌ను ఓ ఆసక్తికర ప్రశ్న అడగ్గా, అంతకంటే ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు ఆకాశ్ దీప్. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీని వివాహానికి ఎందుకు ఆహ్వానించలేదంటూ ఒక అతిథిని ఆకాశ్ దీప్‌ను ప్రశ్నించాడు. దానికి ఆకాశ్ దీప్ సరదాగా స్పందిస్తూ వాళ్లు వస్తే ఇక్కడ వారణాసిలో పెళ్లి జరగనిస్తారా? అంటూ ఫన్నీగా జవాబిచ్చాడు. ధోనీ, విరాట్, రోహిత్ వంటి స్టార్ క్రికెటర్లు పెళ్లికి హాజరైతే భారీ సంఖ్యలో అభిమానులు తరలివస్తారు.. అప్పుడు పెళ్లి వేడుక ప్రశాంతంగా సాగదు కదా అన్న అర్థంలో ఆకాశ్ దీప్ చమత్కారంగా కామెంట్స్ చేశాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక




# సినిమా

CINEMA




# ఓజి -2 సీక్వెల్‌కు పవన్ రెడీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ఓజీ 2' రానున్న విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా, తాజాగా ఆ సినిమా పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం గురువారం ఒక స్పెషల్ వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 'గంభీర కథ సిద్ధమవుతోంది.




# మామ సినిమాకు అల్లుడు క్లాప్

రాజధాని అమరావతిలో నందమూరి నటసింహం బాలకృష్ణ 112వ చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. సినిమా ప్రారంభోత్సవ వేడుకలకు మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరై.. క్లాప్ కొట్టి, కెమెరా స్విచ్‌ఆన్ చేశారు. ఈ సందర్భంగా హీరో బాలకృష్ణ మాట్లాడుతూ.. సినిమా ఓపెనింగ్ కోసం వచ్చిన మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా మొదటి షాట్‌ను డైరెక్ట్ చేసిన నందమూరి తేజస్వినికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సినిమాకి క్లాప్ కొట్టి 20 సంవత్సరాలు అయ్యిందన్నారు. ఏపీలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. పర్యాటక రంగం, సినీ పరిశ్రమ రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని బాలయ్య తెలిపారు. సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. సినిమాతో పాటు థియేటర్ ఎకనామిని ప్రోత్సహిస్తామన్నారు. ఏఐ టెక్నాలజీతో సినిమా పరిశ్రమను మరింత ఉన్నతికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సినిమాలు అమరావతి నుంచే ప్రారంభం కావాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. సినీ పరిశ్రమకు సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.



# సందీప్ కిషన్ సూపర్ సుబ్బు

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త వెబ్ సిరీస్ 'సూపర్ సుబ్బు'. నెట్‌ఫ్లిక్స్ సంస్థ అందిస్తున్న మొట్టమొదటి ఒరిజినల్ తెలుగు సిరీస్ ఇదే కావడం విశేషం. తాజాగా ఈ సిరీస్ అఫీషియల్ ట్రైలర్‌ను నెట్‌ఫ్లిక్స్ ఇండియా విడుదల చేసింది. 'డీజే టిల్లు' ఫేమ్ డైరెక్టర్ మల్లిక్ రామ్ ఈ కామెడీ డ్రామా సిరీస్‌ను తెరకెక్కించారు. బాలీవుడ్ 'లిటిల్ థింగ్స్' ఫేమ్ మిథిలా పాల్కర్ ఈ సిరీస్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఒక అమాయక యువకుడు, అత్యంత సంప్రదాయ గ్రామం, అసాధ్యమైన ఓ ఉద్యోగం అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌తో ఈ సిరీస్ వస్తోంది. సుబ్రమణ్యం చిలుకూరి రావు అలియాస్ సుబ్బు అనే ఒక అమాయక పల్లెటూరి యువకుడికి ఎవరూ వెళ్లడానికి ఇష్టపడని 'మాకీపూర్' అనే వింత ఊరికి పోస్టింగ్ వస్తుంది. తన తండ్రి కుకటేశ్వరరావు ముందు పరువు నిలబెట్టుకోవాలని ఆ ఊరిలో అడుగుపెట్టిన సుబ్బుకి అక్కడ ఊహించని షాక్ తగులుతుంది. దేశంలోనే అత్యధిక సంతానోత్పత్తి రేటు ఉండి, జనాభా నియంత్రణ లేని ఆ ఊరి జనాలకి మనోడు సెక్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా పాఠాలు చెప్పాల్సి వస్తుంది. ఒకవైపు జాబ్ టెన్షన్స్, లవ్ ప్రాబ్లమ్స్, ఇంకోవైపు ఊరి జనాల అపార్థాల మధ్య సుబ్బు పడే ఇబ్బందులు,





# జన్మనిచ్చిన అమ్మను.. పునర్జన్మనిచ్చిన ఇందిరమ్మను మరవద్దు - ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరకలం దేవరకొండ**

"జన్మనిచ్చిన అమ్మను, గిరిజనులకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించి పునర్జన్మనిచ్చిన ఇందిరమ్మను ఎన్నటికీ మరవద్దు" అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన "ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర" సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ యాత్ర కాంగ్రెస్ అంకితభావానికి నిదర్శనమన్నారు. ఇందిరాగాంధీ చారిత్రాత్మక నిర్ణయం వల్లే గిరిజన, ఎరుకల, యానాది వర్గాలకు సామాజిక న్యాయం జరిగిందని, విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు దక్కాయని గుర్తుచేశారు. తండాలను పంచాయతీలుగా మార్చడం, గురుకులాల ఏర్పాటు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గిరిజన సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల కు ఎనిమరేషన్ ఫామ్ అందజేత జరిగింది



**అక్షరకలం బిబి నగర్**

సర్ ప్రక్రియలో భాగంగా బీబీనగర్ మండల్ కేంద్రం లో గల (రంగాపురం) 143 బూత్ లో బి ఎల్ ఓ ఆధ్వర్యంలో ఓటర్లకి ఎనిమరేషన్ ఫామ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,ఉప్ప సర్పంచ్ గోలీ నర్సిమ రెడ్డి,14 వ వార్డ్ సభ్యుడు బుర్రి సుదర్శన్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పాలంచి శ్రీకాంత్ మరియు తదితరులు పాలుగోన్నారు.

# నూతన గృహప్రవేశం



**అక్షరకలం బిబినగర్**

బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన నెల్లుట్ల బసవయ్య బాలమణి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరు అయిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోలి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, పింగళి అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి మోయిన్, తుమ్మల నరసింహారెడ్డి వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, సోమశివకుమార్, నెల్లుట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల గణేష్ గౌడ్ రోడ్డ శీను, పేర బోయిన బసవరాజ్, యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పలాంచి శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఐవిఎఫ్ స్పెషలిస్ట్‌గా డా. ప్రశాంతి రెడ్డికి జాతీయ అవార్డు

**అక్షరకలం, చౌటుప్పల్**




ప్రముఖ సంతానోత్పత్తి నిపుణురాలు,మదర్ హాస్పిటల్స్ వ్యవస్థాపకురాలు,మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఈ. ప్రశాంతి రెడ్డి వైద్య రంగంలో మరో అరుదైన సత్కారం అందుకున్నారు.ఇండియాస్ మోస్ట్ ట్రస్టెడ్ ఐవిఎఫ్ స్పెషలిస్ట్ ఆఫ్ ది ఇయర్, 2026 అవార్డుకు ఆమె ఎంపికయ్యారు.హైదరాబాద్‌లోని ది పార్క్ హోటల్లో నిర్వహించిన ప్రైడ్ ఆఫ్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డ్స్,సమ్మిట్,2026 కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేశారు.సినీ నటి,మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద ముఖ్య అతిథిగా హాజరై విజేతలను సత్కరించారు.సంతానలేమితో బాధపడుతున్న వేలాది దంపతులకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ,నమ్మకమైన చికిత్సతో ఎన్నో కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతున్న డాక్టర్ ఈ. ప్రశాంతి రెడ్డి సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి కి,ఈ సత్కారం దక్కడం పట్ల వైద్య వర్గాలు,సహచర వైద్యులు,శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ అవార్డు ఆమె వైద్య సేవలకు లభించిన మరో విశిష్ట గుర్తింపుగా నిలిచిందని పేర్కొన్నారు.

# నల్లగొండలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు

## వాహనదారులకు ఎస్పీ కీలక సూచనలు

**అక్షరకలం నల్లగొండ**

నల్లగొండ పట్టణంలోని ఎన్.జి. కళాశాల మైదానంలో నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.

**పార్కింగ్ స్థలాలు...**

సభకు హాజరయ్యే ప్రజల సౌకర్యార్థం వాహనాలు వచ్చే దిశలను బట్టి ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.
మిర్యాలగూడ, తిప్పర్తి వైపు నుంచి వచ్చే వారు
మిర్యాలగూడ -- తిప్పర్తి -- దుప్పలపల్లి మార్గం, పానగల్ ద్వారా.. అలాగే నకరేకల్ -- పానగల్ -- పుల్లారెడ్డి మార్గం మీదుగా సభా ప్రాంగణానికి చేరుకోవాలి.



పార్కింగ్.. కళాభారతి, మేకల అభినయ్ స్టేడియం, ఆర్య సమాజ్ ప్రాంగణం, రైల్వే స్టేషన్ ప్రాంతాలు. సాగర్, దేవరకొండ, కనగల్, మునుగోడు వైపు నుంచి వచ్చే వారు.. రూరల్ పోలీస్ స్టేషన్ మీదుగా మునుగోడు బైపాస్ ద్వారా పట్టణంలోకి ప్రవేశించాలి. రాఖీల్స్ కాలనీ, విటి. కాలనీ, ఎల్వి. పెట్రోల్ బంక్, ఆర్.ఆర్.ఆర్, రాఘవేంద్ర కాలనీ, రవీందర్ నగర్ ప్రాంతాలు. ద్విచక్ర వాహనాల (టూ వీలర్స్) కోసం.. పోలీస్ పరేడ్ గ్రౌండ్, బీట్ మార్కెట్ వద్ద ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కలదు.

**--- నో ఎంట్రీ జోన్స్...**

ఈ క్రింది మార్గాలలో సాధారణ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తారు. కేవలం సభకు వచ్చే వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఎన్జి. కళాశాల మార్గం..డిటిసి, మహిళా ప్రాంగణం, డీఈఓ కార్యాలయం, క్లాక్ టవర్ నుంచి ఎన్జి. కళాశాల వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. హైదరాబాద్ రోడ్డు పరిసరాలు..వివేకానంద విగ్రహం నుండి ఎన్జి. కళాశాల వరకు సాధారణ వాహనాలకు పూర్తి నిషేధం ఉంటుంది. పానగల్ పరిసర ప్రాంత ప్రజలు..ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రామాలయం -- బస్టాండ్ మార్గాన్ని వినియోగించుకోవాలి. వివేకానంద విగ్రహం నుండి ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలి. జిల్లా ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటిస్తూ, ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం --- జాతీయ మాల మహానాడు ధ్వజం

**అక్షరకలం నల్గొండ**

ఎస్సీ వర్గీకరణ అమలు, రోస్టర్ పాయింట్ విధానం కారణంగా మాల జాతికి ఉద్యోగాలు, పదోన్నతులు, ఇతర అవకాశాల విషయంలో తీవ్ర నష్టం జరిగిందని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు ఆందోళన



వ్యక్తం చేశారు. మాల జాతి హక్కులు, సమాన అవకాశాల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ముందు పలు కీలక ప్రశ్నలను లేవనెత్తారు. ప్రభుత్వం వీటికి స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ కోటా కింద గతంలో జరిగిన నియామకాలలో మాలలకు ఎన్ని పోస్టులు దక్కాయి వర్గీకరణ అమలుకు ముందు, అమలుకు తర్వాత ఉద్యోగాల పంపిణీలో ఎంతవరకు మార్పు వచ్చిందని ప్రశ్నించారు. కొత్త రోస్టర్ పాయింట్ విధానం అమలు చేయడం వల్ల మాల సామాజిక వర్గం ఎన్ని నియామక అవకాశాలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన చెందారు. మాల జాతిపై వర్గీకరణ చూపుతున్న ప్రభావంపై ప్రభుత్వం ఇప్పటివరకు ఏదైనా అధికారిక అధ్యయనం లేదా నివేదికను విడుదల చేసిందఅని నీలదిసారు.నేడు నల్లగొండ జిల్లా పర్యటనకు వస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ప్రజాస్వామ్యబద్ధంగా కలిసి మాల జాతికి జరిగిన అన్యాయాన్ని వివరించనున్నట్లు గోలి సైదులు తెలిపారు. రోస్టర్ పాయింట్ విధానం వల్ల ఏర్పడిన సమస్యలను ప్రభుత్వం వెంటనే సమీక్షించి, మాల వర్గానికి తగిన న్యాయం చేయాలని కోరారు. అలాగే ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలపై పడిన ప్రభావంపై ఒక సమగ్ర అధ్యయనం చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో తెలగ మల్ల యాదగిరి, చింతపల్లి లింగమయ్య, బోకర్ విజయ్ కుమార్, మేకల కృష్ణయ్య, రవి, మాల మహానాడు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఆవేదన

## -- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కి వినతిపత్రం

**అక్షరకలం, చౌటుప్పల్**

మునుగోడు నియోజకవర్గ బిఎల్ ఏ 2 ల అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు నియోజకవర్గానికి విచ్చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,కి మునుగోడు



నియోజకవర్గ బీజేపీ సర్పంచులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కోసం విడుదల చేస్తున్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్, నిధులను స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పక్షపాత ధోరణితో కేవలం కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలిచిన గ్రామాలకు మాత్రమే మళ్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండు దఫాలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధి హామీ పథకం నిధులను అన్ని గ్రామాలకు సమానంగా కేటాయించకుండా,రాజకీయ ప్రాతిపదికన పంపిణీ చేయడం వల్ల బీజేపీ మరియు ఇతర పార్టీల సర్పంచులు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాల అభివృద్ధి తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు.ఈ పక్షపాత వైఖరి కారణంగా ఆయా గ్రామాల ప్రజలు అభివృద్ధి ఫలాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే సంకల్పంతో కేంద్ర నిధులను విడుదల చేస్తుంటే,స్థానిక స్థాయిలో రాజకీయ వివక్ష చూపడం ద్వారా మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరుగుతోందని సర్పంచులు రాకేష్ రెడ్డి కి వివరించారు.ఈ అంశాన్ని రాష్ట్ర,కేంద్ర స్థాయిలలో ప్రస్తావించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజులా రెడ్డి, సుర్వి సౌజన్య రాజు గౌడ్, కైరం కొండ స్వప్నఅశోక్,ముదిగొండ ఆంజనేయులు,ఉప్పల రమేష్ గౌడ్,తంగెళ్ల వెంకటేష్,నందగిరి వెంకటేష్ గౌడ్,బోయ మహేందర్ మణికుమార్,మంటిపల్లి మణిమాల శ్రీశైలం,పాల్గొన్నారు.

# చిట్యాలలో పల్స్ పోలియోకు సర్వం సిద్ధం



**అక్షర కలం : చిట్యాల**

మండల పరిధిలో ఆదివారం (జూన్ 28) నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఈసం వెంకటేశం పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఆరోగ్య, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు పల్స్ పోలియో నిర్వహణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.?ఈ సందర్భంగా వైద్య మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండల పరిధిలో 0 నుండి 5 సంవత్సరాల లోపు గల 2,872 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం మొత్తం 17 పల్స్ పోలియో బూత్‌లను ఏర్పాటు చేశామని వివరించారు. ?0 నుండి 5 సంవత్సరాల లోపు మొత్తం 2,872 మంది చిన్నారులకు 17 పోలియో బూత్‌లకు ప్రతి బూత్‌కు నలుగురు చొప్పున ఆరోగ్య, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు విధులు నిర్వహిస్తారని తెలిపారు. 0 నుండి 5 సంవత్సరాల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి, మండలంలో వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందికి అధికారులు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ నర్సింగరావు, సూపర్వైజర్ వెంకటరమణమ్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్న రకం వరి, జనపనార సాగుపై రైతులు దృష్టి పెట్టాలి : వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి

**అక్షర కలం : చిట్యాల**

రాష్ట్రంలోని రైతులు దొడ్డు రకం వరి సాగును తగ్గించి, సన్న రకాల వైపు మళ్లాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి కోరారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన విత్తనాలు, నానో ఎరువుల కౌంటర్లను పరిశీలించారు. రైతులకు ఒకే చోట సన్న రకం వరి, అపరాలు, నూనె గింజల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డిఏపి అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

**?ప్రభుత్వం సూచించిన 7 రకాలకే రూ.500 బోనస్**

?ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక బోనస్ కేవలం ప్రభుత్వం సూచించిన 7 రకాల సన్న వరి పంటలకే వర్తిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. బిపిటి, 5204, ఆర్ఎన్ఆర్,, 15048, హెచ్ఎంటి సోనా, కె ఎన్ ఎం 1638, కేఎన్ఎం 7715, డబ్ల్యూ జి ఎల్ 44, మరియు జై శ్రీరామ బోనస్ అందుతుందని తెలిపారు చిట్యాల ?మండలంలో ఇప్పటికే 100 ఎకరాలకు పైగా జనపనార సాగు ప్రారంభమైందని అధికారులు తెలిపారు. రైతులు పండించిన జనపనారను ' అన్యధా క్రాప్స్' అనే సంస్థ నేరుగా కొనుగోలు చేస్తుందని, కాబట్టి రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా సాగు చేయవచ్చని భరోసా ఇచ్చారు. అనంతరం, పెద్దకాపర్తి గ్రామంలో డ్రమ్ సీడర్ ద్వారా జనపనార విత్తనాలు వేసే ఆధునిక విధానాన్ని డైరెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?రైతులు సాంప్రదాయ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూసారాన్ని కాపాడే నానో ఎరువులను వాడాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ విజయేందర్ రెడ్డి, ఎంఏఓ గిరిబాబు, ఏఈఓలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## దానవాయిగూడెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగిలేటి..



**అక్షర కలం/ ఖమ్మం నగరం :**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ దానవాయిగూడెంలో శనివారం రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో ు+టాఔ=జు×ూ సోషల్ వెల్ఫేర్ గురుకుల జూనియర్ కళాశాల మౌళిక సదుపాయాల అభివృద్ధి, మరమత్తుల పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అనంతరం కళాశాల లోని బాలికలతో సరదాగా కాసేపు గడిపారు.

## నేడే పల్స్ పోలియో..!

**-- ఐదేళ్లలోపు పిల్లలందరికీ చుక్కలు వేయించాలి!**




**అక్షరకలం,చండూరు**


మండల వ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో మహమ్మారి నుండి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం ఈరోజు (ఆదివారం) ప్రారంభమైంది. చండూరు మున్సిపాలిటీతో పాటు అన్ని గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ చుక్కల పంపిణీ నిరంతరాయంగా కొనసాగనుంది. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, నేడు ఇచ్చే పల్స్ పోలియో చుక్కలను ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఖచ్చితంగా వేయించాలని వైద్యాధికారులు స్పష్టం చేశారు. కాబట్టి తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలను దగ్గరలోని పోలియో కేంద్రానికి తీసుకువెళ్లి రెండు చుక్కల వ్యాక్సిన్ వేయించి, పోలియో రహిత సమాజ స్థాపనకు సహకరించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు పిలుపునిచ్చారు.

## అర్హత కలిగిన దివ్యాంగులకు మాత్రమే సదరం ధ్రువపత్రాలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 27:**

సదరం - యుడిఐడి శిబిరాల నిర్వహణలో అర్హత కలిగిన దివ్యంగులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్, సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సదరం శిబిరాల నిర్వహణ, యుడిఐడి పోర్టల్ పార్ట్ బి వివరాల నమోదు, అటెండెన్స్ మార్కింగ్, దివ్యాంగుల హాజరు, పోర్టల్ లో వెయిటింగ్ లిస్ట్ ఉన్నవారికి వైద్య శిబిరం అసెస్మెంట్ షెడ్యూల్ కేటాయింపు అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, ప్రతి నెల నిర్వహించే సదరం- యుడిఐడి శిబిరాలను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హత కలిగిన దివ్యాంగులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులు లేకుండా పరిష్కరించాలని, ప్రతినెలా తప్పనిసరిగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతినెల మండలానికి ఒక గ్రామం చొప్పున దివ్యాంగుల గుర్తింపు, సదరం ధ్రువపత్రం లేని వారికి మీ సేవలో నమోదు, లోకో మోటర్, ఈఎన్టి, కంటి శిబిరాల నిర్వహణ, బేరా, సౌండ్ ప్రూఫ్ పరికరాల లభ్యత, వినియోగం అంశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య మాట్లాడుతూ, మీ-సేవ ద్వారా సదరం శిబిరం కొరకు అందిన దరఖాస్తులను క్రమ సంఖ్య వారీగా పరిశీలించి అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, వైద్య పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నియమ నిబంధనలను అమలు చేస్తున్నామని, వైద్య పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పైలాన్... నీలగిరి నయా ప్లాన్








## కటౌట్ల కనువిందు.. ఫ్లెక్సీల సందడి నేడు సీఎం రేవంత్ రెడ్డి భారీ సభ

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయ యవనికపై నేడు మరో సరికొత్త అధ్యాయం ఆవిష్కృతం కానుంది. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో నల్లగొండ నగరం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. దాదాపు రూ.13,000 కోట్ల భారీ వ్యయంతో చేపట్టే పలు ప్రతిష్టాత్మక అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ఎన్జీ కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు నల్లగొండ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

**రంగులమయమైన నగరం.. ఫ్లెక్సీల హంగామా...**

ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని నల్లగొండ పట్టణమంతా తోరణాలు, రంగురంగుల బెలూన్లు, భారీ కటౌట్లతో ముస్తాబైంది. ప్రధాన చౌరస్తాలన్నీ సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహా ప్రముఖ నాయకుల భారీ ఫ్లెక్సీలతో నిండిపోయాయి. నగరంలోని వీధులన్నీ కొత్త శోభను సంతరించుకోగా, జనసందోహం నడుమ కాంగ్రెస్ తోరణాలు కనువిందు చేస్తున్నాయి. సభ జరిగే ఎన్జీ కాలేజీ మైదానం వైపు వెళ్లే దారులన్నీ స్వాగత ద్వారాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

**రూ. 13 వేల కోట్ల అభివృద్ధి పనుల జాతర..**

ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాకు భారీ నజరానాలు అందించనున్నారు. ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న ప్రతిష్టాత్మక 'హ్యామ్' రోడ్ల పనుల పైలాన్‌ను కనగల్ మార్కెట్ యార్డు వద్ద సీఎం ఆవిష్కరిస్తారు. దీనితో పాటు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొదటి ఫేజ్ డ్రింకింగ్ వాటర్ పనులకు కూడా శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ వేదికపై నుంచి స్వయం సహాయక సంఘాల మహిళలకు భారీ ఎత్తున ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేయనున్నారు.

**పర్యవేక్షించిన మంత్రి కోమటిరెడ్డి..**

ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్వయంగా సభా స్థలిని, శంకుస్థాపన ప్రాంతాలను సందర్శించి భద్రతా, రవాణా ఏర్పాట్లను పర్యవేక్షించారు. భారీగా తరలిరానున్న జనసందోహం కోసం గ్యాలరీలు, తాగునీరు, ఎండ తీవ్రత దృష్ట్యా ప్రత్యేక షేడ్స్ ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలో కట్టుదిట్టమైన భద్రతతో పాటు ట్రాఫిక్ డైవర్షన్లు విధించారు.

# దివ్యాంగులకు జాలి కాదు.. సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతక్క

దివ్యాంగుల పట్ల జాలి చూపడం కాకుండా, సమాజ అభివృద్ధిలో వారికి సమాన అవకాశాలు, భాగస్వామ్యం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డి. అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. దివ్యాంగుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన హెలెన్ కెల్లర్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ దిశగా మరో కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14 నైబర్‌హుడ్ సెంటర్లకు కేటాయించిన ఉచిత ఈ-ఆటోలను మంత్రి సీతక్క లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, కృష్ణమూర్తి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.






హెలెన్ కెల్లర్ జీవితం ప్రపంచానికే ఆదర్శమని మంత్రి సీతక్క కొనియాడారు. చిన్న వయసులోనే చూపు, వినికిడి కోల్పోయినా సంకల్పబలంతో ఆమె సాధించిన విజయాలు స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దివ్యాంగులకు విద్య, ఉపాధి, పునరావాస రంగాల్లో విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న సెర్ప్ కు ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమ బాధ్యతలను కూడా అప్పగించిందని ఆమె వివరించారు. సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ నేతృత్వంలో తక్కువ కాలంలోనే 13 వేలకు పైగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి, అందులోని 82 వేల మంది సభ్యులకు స్త్రీనిధి, గ్రామ సంఘాల ద్వారా కోట్ల రూపాయల రుణాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.ప్రస్తుతం 26 జిల్లాల్లోని 74 నైబర్‌హుడ్ సెంటర్ల ద్వారా దాదాపు మూడు వేల మంది దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య, కౌన్సెలింగ్ వంటి సేవలు విజయవంతంగా అందుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ-ఆటోలు కేవలం వాహనాలు కావని, ఎన్నో కుటుంబాలకు ఆశాకిరణాలని అభివర్ణించారు. రవాణా సమస్యల వల్ల పునరావాస కేంద్రాలకు రాలేని పిల్లలకు ఇకపై ఇంటి వద్ద నుంచే ఉచిత ప్రయాణ సౌకర్యం లభిస్తుందన్నారు. ముఖ్యంగా ఆటిజం, మేధోవైకల్యం ఉన్న చిన్నారులు క్రమం తప్పకుండా థెరపీ పొందేందుకు ఈ ఆటోలు ఎంతగానో ఉపయోగపడతాయని హర్షం వ్యక్తం చేశారు.శారీరక లోపం ఉన్నవారే దివ్యాంగులు కాదని, ఇతరులను అవమానించే మనస్తత్వం, అహంకారం, మానవత్వం లేకపోవడం కూడా ఒక రకమైన వైకల్యమేనని మంత్రి సున్నితంగా మందలించారు. సరైన ప్రేమ, ప్రోత్సాహం, శిక్షణ అందిస్తే పుట్టుకతో వచ్చే లోపాలను అధిగమించి అద్భుతాలు సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ కార్యక్రమానికి సహకరించిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో నైబర్‌హుడ్ సెంటర్లను మరింత బలోపేతం చేసి, అవసరమైన చోట కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తామని సీతక్క ప్రకటించారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగులకు ఆదరణ, గౌరవం అందించడమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని మంత్రి

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమం ;

## - పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,27)



మక్తల్ నియోజకవర్గం మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి మరియు నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి సహకారంతో మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకుమరికల్ మండలంలోని జిన్నారం గ్రామంలో శ్రీమతి �డ శ్రీ చాపల సత్యమ్మ డమాసమ్మ గార్ల ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి గారు పాల్గొని దంపతులకు గౌరవప్రదంగా నూతన వస్త్రాలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరికల్ మండల అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు బేలుగొంది వీరన్న, ఎక్లాస్పూర్ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, జిన్నారం టౌన్ ప్రెసిడెంట్ వెంకటేష్, పోలేమోని రామకృష్ణ, జయసింహారెడ్డి, శేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు"పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వ అడుగులు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి."

# పల్స్ పోలియో విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ---ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జూన్ 27 ప్రతినిధి అక్షర కలం వై రమేష్,

అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలో జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన అవగాహన ర్యాలీని శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పల్స్ పోలియో వ్యాధి దేశంలో చాలా సంవత్సరాల క్రితమే నిర్మూలన అయినప్పటికీ, పొరుగు దేశాల నుంచి వచ్చే వలసదారుల కారణంగా మళ్లీ వ్యాప్తి చెందే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, దీనివల్ల ఎలాంటి హాని ఉండదని తెలిపారు. జిల్లాలో గుర్తించిన 46,150 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 343 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి, దాదాపు 1,300 మంది వైద్య, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అలాగే ప్రజలు, ప్రజాప్రతినిధులు, పత్రికా మిత్రులు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, నర్సింగ్ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# మొహరం పండుగ త్యాగం ఐక్యత మానవత్వానికి ప్రతికా

అక్షర కలం సిద్దిపేట జూన్ 27:





సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఓజలు యాదవ్ పీరీలను దర్శించి ప్రత్యేక పూజలు అందుకున్నారు.అనంతరం మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయిభాయిఅనితెలియజేశారు.వె ుహరం పండుగ త్యాగం ఐక్యత మానవత్వానికి ప్రతికా అని పేర్కొంటూ, సమాజంలో సోదరా భావం పరస్పర గౌరవం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.పాలమాకుల గ్రామ ప్రజలకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు.శాంతి సామరస్యం,ఐక్యత తో సమాజం ముందుకు సాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ఓజాల్ యాదవ్ తో పాటు వార్డు మెంబర్లు,ముజేవర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనపై పూజల ప్రత్యేక దృష్టి

అక్షర కలం సిద్దిపేట జూన్ 27:

రాబోయే ఎన్నికలు మరియు ఓటరు నమోదు కార్యక్రమాలను పురస్కరించుకుని నియోజకవర్గంలో ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు . సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక బూత్ లెవల్ ఆఫీసర్ (బీూా) నిర్వహిస్తున్న విధులను, ఓటరు నమోదు రికార్డులను స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు.గ్రామాల్లో మరియు వార్డుల్లో కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరియు మరణించిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియ ఏ విధంగా జరుగుతోందో అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బి.ఎల్.ఓ వద్ద ఉన్న ఓటరు దరఖాస్తు ఫారాలు, రిజిస్టర్లను నిశితంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఏ ఒక్క అర్హుడైన యువకుడు లేదా పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు వహించాలనిసూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. బూత్ స్థాయిలో ఓటర్ల జాబితా పక్కాగా ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, అర్హులైన వారందరికీ ఓటు హక్కు వచ్చేలా బి.ఎల్.ఓ.లతో కలిసి బి ల్ ఎ లు కూడా సమన్వయం చేసుకుంటూ ప్రతి ఓటరు వద్దకు వెళ్ళాలని సూచించారు, సిద్దిపేట నియోజక వర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ తరుపున 273 బూతులకు గాను అన్ని బూత్ లలో బి ల్ ఎ లు వేయడం జరిగింది అని అన్నారు, రాఘవాపూర్ లో జరిగిన కార్యక్రమ కార్యక్రమంలో బి ల్ ఎ రఘు పతి, బి ల్ ఎ వెంకటేష్, వెంకట్ మరియు మండల నాయకులు అంజి రెడ్డి,రాములు,మహేందర్ రెడ్డి,రఘు,గ్యాదరి రవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్ల పట్టివేత: మరికల్ ఎస్ఐ విక్రమ్ ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,27)

నారాయణపేట జిల్లా, మరికల్ మండల పరిధిలోని రాయచూర్ రోడ్డుపై టాస్క్ ఫోర్స్, మరికల్ పోలీసుల ప్రత్యేక తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించింది. వివరాలు: 1)బోయ వెంకటేష్, తండ్రి కృష్ణయ్య, మచన్‌పల్లి గ్రామం, మహబూబ్‌నగర్ జిల్లా. 2)శివ, తండ్రి మల్లేష్, తీగలపల్లి గ్రామం, నవాబ్‌పేట్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా. 3)బొంత రామకృష్ణ, తండ్రి వెంకటయ్య, మరికల్ గ్రామం డ మండలం.ఈ సందర్భంగా మరికల్ ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ... ఎలాంటి పరిమిషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.అక్రమ ఇసుక రవాణా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు కూడా ఇటువంటి అక్రమాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఎస్సై విక్రం విజ్ఞప్తి చేశారు.

# రైతు భరోసా కు జులై 5లోగా దరఖాస్తు చేసుకోండి.. ఏ ఈ ఓ చైతన్య



అక్షర కలం సిద్దిపేట జూన్ 27:

సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూరు మండలం పరిధిలోనిరాజ్ గోపాల్ పేట్,ముండ్రాయి,పాలమాకుల గ్రామ రైతులకు తెలియజేయునది ఏమనగా జూన్ 15 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు జులై ఐదు లోపు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ చైతన్య రైతులకు సూచించారు. రైతు భరోసా దరఖాస్తు చేసుకునే రైతులు తమ వెంట ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్, లేదా వన్ బి, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ ల తో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## పట్టుబడిన / సీజ్ చేసిన 687 కిలోల గంజాయిని దహనం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన సుమారు 3 కోట్ల 43 లక్షల విలువ చేసే 687.409 కిలోల ఎండు గంజాయిని కోర్టు ఆదేశాల మేరకు శాస్త్రీయ పద్ధతిలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు శనివారం తల్లాడ మండలం గోపాల్‌పేటలోని ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ లిమిటెడ్‌లో దహనం చేశారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 29 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిబంధనలు అనుగుణంగా ఈ దహనం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసీపీ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి సాగు చేసినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సి ఐ సర్వయ్య, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుంది - రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్:

హైదరాబాద్ : జూన్ 27,( అక్షర కలం న్యూస్ ):

ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొంతమంది కార్మిక సంఘాల నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆయన అన్నారు.ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి నేతృత్వంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో లతో కలిసి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారులు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానా కిషోర్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ,ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రతి కార్మిక సంఘం నుంచి ఇద్దరు చొప్పున దాదాపు 30 మంది కార్మిక సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా 14 గంటల పాటు చర్చించి అందరి ఆమోదంతో ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి గుర్తు చేశారు.సమావేశంలో మొత్తం 32 డిమాండ్లలో 29 అంశాలు ఆర్టీసీ యాజమాన్యం పరిధిలో, మూడు అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నట్లు నిర్ణయించడం జరిగిందన్నారు. యాజమాన్యం పరిధిలో ఉన్న 29 అంశాల పరిష్కారానికి ఈడి ల కమిటీ ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రభుత్వ పరిధిలో ఉన్న మూడు కీలక అంశాలైన ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికలు, 2021 పీఆర్సీ, ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం.పీఆర్సీ విషయంలో ప్రభుత్వం ప్రకటించిన 11 శాతం జూలై నెల జీతాల నుంచే అమల్లోకి రానుందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల మొదటి డిమాండ్ ఆర్టీసీ గుర్తింపు సంఘాలు ఎన్నికలు అని ఇప్పుడు మాట మార్చి ప్రజలను,కార్మికులను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు.దీనిలో భాగంగానే ప్రభుత్వం ఇప్పటికే గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించిందని, లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను ఎన్నికల నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి త్వరలోనే గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించే దిశగా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకే ముందుగా గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించి, ఆ సంఘం నుంచి ప్రతినిధులను విలీన కమిటీలో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ మాదిరి విలీనం తర్వాత ఇబ్బందులు కలగవద్దని గుర్తింపు కార్మిక సంఘాల నేతలను కమిటీ లో చేర్చి విధివిధానాలు రూపొందించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.ఈ పరిస్థితుల్లో కొంతమంది కార్మిక సంఘాల నాయకులు గుర్తింపు సంఘాల ఎన్నికలు జరగకుండా, విలీన ప్రక్రియను కూడా వివాదాస్పదం చేసేలా వ్యవహరించడం సరికాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందని, కార్మికులు వాస్తవాలను గుర్తించి అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు సర్పంచ్ పద్మ అండ..

## మూడు పాఠశాలల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

### ప్యాడ్లు, నోటుపుస్తకాలు, బాక్సులు అందజేత.. చదువులో రాణించాలని విద్యార్థులకు సూచన

మహమ్మదాబాద్. జూన్ 27 .అక్షర కలం : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ మహమ్మదాబాద్ మండలం సంగాయపల్లి, సంగాయపల్లి తండా, బాపనికుంట తండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గుండుమల్ల పద్మ శుక్రవారం ప్యాడ్లు, నోటు పుస్తకాలు, బాక్సులను పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారిలో చదువుపై మరింత ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని చెప్పారు. గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి కూడా తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈఓ) రాజు నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ, ఉప సర్పంచ్ సుధాకర్, మాజీ ఎంపీపీ శాంతి, శ్రీనివాస్, భాషా నాయక్, ప్రధానోపాధ్యాయులు సురేష్, సదానందం, స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి సత్యవేణి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955